వాలీబాల్ విన్నర్‌గా బ్రాహ్మణగూడెం

ప్రజాశక్తి-చాగల్లు

ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి వాలీబాల్ విజేతగా బ్రాహ్మణగూడెం సచివాలయం జట్టు నిలిచింది. బ్రాహ్మణగూడెం ఆవరణలో శనివారం ఫైనల్ పోటీలను పాతూరి నిర్మల కుమారి ప్రారంభించారు. చాగల్లు మండలంలో 18 సచివాలయాల పరిధిల 18 టీములు పాల్గొనగా బ్రాహ్మణగూడెం చాగల్లు సచివాలయం (3) జట్లు హోరాహోరీగా పోరాడాయి. బ్రాహ్మణగూడెం విన్నర్‌గా చాగల్లు సచివాలయం 3 రన్నర్‌గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.నిర్మల కుమారి పంచాయతీ కార్యదర్శి జి.రాకేష్, శరత్ బాబు, సచివాలయ సిబ్బంది, జెడ్‌పి హైస్కూల్ పీడీలు చిక్కాల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత కోనసీమలో హింస రాజేశారు

మండపేట సభలో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి, మండపేట

ప్రశాంతతకు నిలయమైన కోనసీమను వైసిపి నేతలు దాడులు, దౌర్జన్యాలు, అల్లర్లతో హింసకు కేంద్రంగా మార్చారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మండపేటలో శనివారం నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. అల్లర్లు జరిగి ఇక్కడ వారం రోజులు ఇంటర్నెట్ కట్ చేశారంటే పరిస్థితి ఎలా ఉందో చూడాలని, రౌడీయిజంతో కోనసీమను మరో పులివెందులగా మారుద్దామనుకుంటున్నారా అని ప్రశ్నించారు. 'వైసిపి వచ్చాక పాలనలో మహిళలు, రైతులు, రైతు కూలీలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు ఎవరైనా ఆనందంగా ఉన్నారా? ఏ కులం, మతం, ప్రాంతం వారు ఆనందంగా లేరు. దీనికి కారణం వైసిపి విధ్వంస పాలన. రా..కదలిరా అనేది నాకోసం కాదు. దగా పడ్డ ఆంధ్రప్రదేశ్ కోసం. ఈ పాలనలో ఆక్వా రైతు కుదేలయ్యాడు. ధాన్యం రైతు దగా పడ్డాడు. కానీ గంజాయి పండించిన రైతులు బాగున్నారు. మండపేటలో సైతం గంజాయి అమ్ముతున్నారు.

బాధ్యత లేని ముఖ్యమంత్రి పాలనలో ప్రతిరోజూ ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ధాన్యం కొనే నాథుడు లేడన్నారు. ధాన్యానికి రాక వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందన్నారు. పోలవరం పూర్తయితే గోదావరి జిల్లాలో మూడు పంటలకు నీరు వచ్చేవన్నారు. నష్టాల్లోఉన్న ఆక్వా రంగాన్ని ఆదుకుని వారికి యూనిట్ రూ.1.50కే అందిస్తామన్నారు. అన్న క్యాంటీన్ మూసివేసి ఫీజు రీయింబర్స్‌మెంట్, సబ్ ప్లాన్, సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు రంజాన్ తోఫా తదితర 100 సంక్షేమ పథకాలకు కోత పెట్టారన్నారు. విద్యుత్, బస్ ఛార్జీలు, అన్నిరకాల పన్నులు పెంచి ప్రజలపై భారం మోపారన్నారు. నాసిరకం మద్యం అమ్మకాలు పెంచి రాష్ట్రంలో 35 లక్షల మంది అనారోగ్యం పాలు కావడమే కాకుండా 35 వేలమంది మృత్యువాత పడ్డారన్నారు.

ఆర్థికంగా సామాజికంగా బిసిలను అభివృద్ధిలోకి తీసుకు వచ్చి వారి రుణం తీర్చుకుంటామన్నారు. టిడిపి హయాంలో ఇసుక ఉచితంగా అందిస్తే ఇసుక ధరలు విపరీతంగా పెంచేసి సామాన్యులకు అందకుండా చేశారన్నారు. బాట ఛార్జీలను పేదవారిని దోచుకుంటున్నారన్నారు. ఇసుక దొంగలను వదిలేది లేదని, వారు దోచుకున్నదంతా కక్కిస్తామని హెచ్చరించారు. ఇసుక అందుబాటులో లేక 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు పనులులేక వలసలు పోతున్నారన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. ముఖ్యమంత్రి చేసిన నేరాలకు ఎంఎల్‌ఎలు, మంత్రులను బలిపశువులను చేసి బదిలీ చేస్తున్నారన్నారు.

అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిటీ వేసి 12 జిఒలతో దళితులకు న్యాయం చేసిన పార్టీ తెలుగు దేశం అన్నారు. దళితుల 27 సంక్షేమ పథకాలు రద్దు చేసి రూ.27 వేల కోట్లు ఖర్చు చేయలేదన్నారు. వైసిపి పాలనలో 187 మంది దళితులు హత్యకు గురయ్యారన్నారు. దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎంఎల్‌సిని ఊరేగిస్తున్నారన్నారు. ఇన్ని చేస్తూ మరోపక్క అంబేద్కర్ విగ్రహం పెట్టి ఇదే సామాజిక న్యాయం అంటూ గొప్పలు చెబుతున్నారన్నారు. అంబేద్కర్ చెప్పినట్లు రాజ్యాంగం గొప్పదైనా అమలు చేసే పాలకులు అసమర్థులైతే అరాచకం రాజ్యమేలుతుందన్నారు. యథా రాజా తథా ప్రజ అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన ఎంఎల్‌ఎలు, నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని చంద్రబాబు విమర్శించారు. మండపేట వైసిపి ఇన్‌ఛార్జి చాలా తెలివైనవాడని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ఇసుకలో రూ.500 కోట్లు కొట్టేశారు. తాతపూడి ర్యాంపులో మండపేట మున్సిపాలిటీలో ఇళ్ల పట్టాల పేరుతో రూ.20 లక్షలు కూడా విలువ చేయని భూముల్ని రూ.50 లక్షలకు కొట్టేశారు. రౌడీయిజం చేస్తున్నారు. కాలేరు గ్రామంలో ఐదుగురు దళిత యువకులపై రౌడీ షీట్ ఓపెన్ చేయించారు. ఇద్దరు సర్పంచ్‌లపై కేసులు పెట్టారు. రేపు మీ గతి ఇదే. రామచంద్రాపురంలో చెల్లని కాసు చెల్లుబోయిన.. వేణు. విజయసాయిరెడ్డి కాళ్ల మీద పడి బిసిల ఆత్మగౌరవం తాకట్టు పెట్టారు. ముమ్మిడివరంలో పొన్నాడ సతీష్ రూ.15 లక్షల విలువైన భూమి రూ.30 లక్షలకు అమ్ముకున్నారు. లేఅవుట్ వేయాలంటే ఆయనకు కమీషన్లు ఇవ్వాలి. యానాం నుంచి అక్రమ మద్యం తెచ్చి అమ్ముతున్నారు. అమలాపురంలో పినిపే విశ్వరూప్ అవినీతికి అడ్డూ అదుపూ లేదు.' అని చెప్పారు.

టిడిపి అధికారంలోకి రాగానే ముమ్మిడివరంలో గోదావరి నదిపై వంతెన నిర్మిస్తామని, బాలయోగి చిరకాల వాంఛ కోనసీమ రైల్వే లైన్‌ను పూర్తి చేస్తామని, ముక్తేశ్వరం-కోటిపల్లి మధ్య, సఖినేటిపల్లి-నర్సాపురం మధ్య వంతెన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కొబ్బరి దింపు, ఒలుపు కార్మికులకు బీమా పథకాన్ని ఏర్పాటు చేస్తామని, నష్టపోయిన కల్లు గీత, మత్స్యకారులు, చేనేత కార్మికులకు ఏ విధంగా న్యాయం చేయాలో చేసి చూపిస్తామని చెప్పారు. వైసిపి ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డికి ప్రతి పనికీ కప్పం కట్టాలంట..కానీ ఆయన్ని మాత్రం జగన్ మార్చలేదు. అనపర్తి ఎంఎల్‌ఎను మార్చలేదు. హోల్‌సేల్ కరప్షన్ కింగ్ ద్వారంపూడిని మార్చలేదు. వైసిపి ఎంఎల్‌ఎల అవినీతిపై ఆధారాలు ఇస్తాం.. కేసులు పెట్టే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా అని ప్రశ్నించారు. జగన్ సహా వైసిపి ఎంఎల్‌ఎల అవినీతిపై ఛార్జిషీట్లు వేస్తాం. దళిత మంత్రుల్ని మార్చారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలను నాయకులుగా ఎదగకుండా జగన్ రెడ్డి అడ్డుకుంటున్నాడని చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి స్వర్ణ యుగం రావాలంటే ప్రజలంతా టిడిపి, జనసేన పార్టీలను గెలిపించాలని పిలుపు ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అందరి రుణం తీర్చుకుంటానని చంద్రబాబు నాయుడు అన్నారు.

సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

సభకు హాజరైన జనసందోహం

4 నుంచి భువనేశ్వరి 'నిజం గెలవాలి'

మూడు రోజుల పాటు పర్యటన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 24 నుంచి మూడు రోజుల పాటు కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో పర్యటిస్తారు. వైసిపి ప్రభుత్వం టిడిపి అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో నిర్భంధించిన సమయంలో ఆందోళనతో మృతి చెందిన కుటుంబాల వారిని భువనేశ్వరి పరామర్శించి ఆర్థిక సహాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా 24న కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం, 25న అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం, 26న రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంలలో ఆమె పర్యటిస్తారు. 24న మధ్యాహ్నం 11.30 గంటలకు భువనేశ్వరి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి 12.30 గంటలకు జగ్గంపేట మండలం గుర్రపాలెం, 1.25 గంటలకు పెద్దాపురం మండలం కాండ్రకోట, సాయంత్రం 4.05 గంటలకు తుని రూరల్ మండలం తేటగుంట, 5.20 గంటలకు కాకినాడ సిటీలోని 26వ వార్డులో భువనేశ్వరి పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శిస్తారు. రాత్రికి ముమ్మిడివరం నియోజకవర్గం మహిపాలచెరువు వద్ద జాతీయ రహదారి పక్కన గ్రాండ్ పార్క్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఆమె బస చేస్తారు. 25వ తేదీన ఉదయం 10.30 గంటలకు పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం ఎస్.మూలపొలం గ్రామంలో, 11.45 గంటలకు అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో, 12.25 గంటలకు అల్లవరం మండలం రెల్లుగడ్డ గ్రామంలో, 2.40 గంటలకు రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామంలో, సాయంత్రం 5.25 గంటలకు మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం నల్లూరులో 6.20 గంటలకు మండపేట మండలం పాలతోడులో ఆమె పర్యటిస్తారు. రాత్రికి అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం చేరుకుని ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఆమె బస చేస్తారు. 26న ఉదయం 10.25 గంటలకు బిక్కవోలు గ్రామంలో, 12.40 గంటలకు నిడదవోలు మండలం పందలపర్రులో, 1.20 గంటలకు తిమ్మరాజుపాలెంలో, 1.55 గంటలకు తాడిమళ్లలో, 3.15 గంటలకు గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లిలో, సాయంత్రం 4.30 గంటలకు రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం కాటవరంలో భువనేశ్వరి పలు కుటుంబాల వారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేస్తారు. సాయంత్రం 5.30 గంటలకు మధురపూడి నుండి హైదరాబాద్ వెళ్తారు.

గ్రామీణ యువతకు ఉపాధి శిక్షణ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

గ్రామీణ యువతకు నేషనల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్, ప్లంబింగ్ సూపర్‌వైజర్ కోర్స్‌లో ప్రవేశ అవకాశం కల్పించనున్నట్లు ధవళేశ్వరం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ జున్నూరు రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధవళేశ్వరం నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ ద్వారా నేషనల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ పరిధిలో, లెవెల్-5, ప్లంబింగ్ సూపర్‌వైజర్ కోర్స్‌లో యువతకు అవకాశం కల్పిస్తామని, ఇందుకు సంబంధించి 21 నుంచి 35 ఏళ్ల వయస్సు గలవారై ఉండాలన్నారు. విద్యార్హతలకు సంబంధించి పది, ఇంటర్, ఐటిఐ ఆపైన చదివిన విద్యార్థులకు ఈ కోర్సుల్లో 3 నెలలు వసతి సౌకర్యం ంటుందని తెలిపారు. అనంతరం ప్రముఖ అసెస్మెంట్ ఏజెన్సీతో అసెస్‌మెంట్ జరుగుతుందని, మెరుగైన అవకాశాల కోసం ఇది మంచి అవకాశమని, వివరాలుకు 9493093080 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

నాసా ప్రోగ్రామ్‌కు కైవల్య రెడ్డి ఎంపిక

ప్రజాశక్తి - నిడదవోలు

నాసా ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌కు కుంచాల శ్రీనివాస రెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె కైవల్య రెడ్డి ఎంపికయ్యింది. 15 ఏళ్ల వయసులోనే ఎంపికై అతి పిన్న వయస్కురాలైన భారతీయురాలిగా రికార్డు నమోదు చేసింది. యుఎస్ స్పేస్ అండ్ రాకెట్ సెంటర్‌లో నవంబర్ నెలలో పది రోజుల పాటు నిర్వహించిన శిక్షణను పూర్తి చేసింది. వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్ళే ముందు తీసుకునే శిక్షణను వీరికి ప్రాథమికంగా అందిస్తారు. అనుభవజ్ఞులైన నాసా శాస్త్రవేత్తలు నిర్వహించే తరగతుల ద్వారా విలువైన విషయాలను నేర్చుకోవడం, ప్రపంచవ్యాప్తంగా ఈ శిక్షణకు హాజరైన ఔత్సాహిక విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోవడం వంటివి ఉంటాయి. ఈ స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని విజయాలను అందుకునేందుకు శ్రమించి భారతదేశం గర్వించే వ్యోమగామిగా, ఖగోళ శాస్త్రవేత్తగా ఎదగాలన్నదే తన లక్ష్యమని చెబుతోంది కైవల్య రెడ్డి.

'సిఎంగా త్వరలో చంద్రబాబు'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సిఎం కావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 43వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ కంటిపూడి పద్మావతి, టిడిపి నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కంటిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగర కమిటీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్‌తో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో పాటు జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కంటిపూడి పద్మావతి మాట్లాడారు. 2019 నుంచి జగన్ రూపంలో రాష్ట్రానికి శని దాపురించిందని, రాష్ట్రం అన్ని రకాలుగా నాశనమైపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షుడు ఉప్పులూరి జానకి రామయ్య పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీనివాస్ నాయుడు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని వడ్లూరులో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన బిసి కమ్యూనిటీ హాల్, రూ.6 లక్షల వ్యయంతో నిర్మించే శ్మశాన వాటిక ప్రహరీ గోడ పనులకు నిడదవోలు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘుమండ తేజశ్రీ, ఎంపిటిసి జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి కఠారి సిద్ధార్థ రాజు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా టిడిపి జయహో బిసి

ప్రజాశక్తి - నిడదవోలు

పెండ్యాల గ్రామంలో టిడిపి నిడదవోలు ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బివిఎస్ఎన్.ప్రసాద్ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు, బిసి సెల్ జనరల్ సెక్రటరీ చెల్లుబోయున శ్రీనివాస్, రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ మజ్జి పద్మావతి, బిసి సెల్ ఉపాధ్యక్షుడు ఎంవివి.సత్యనారయణ, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాలా వీరాస్వామి పాల్గొన్నారు

దుర్గేష్ ను పరామర్శించిన శేషారావు

దుర్గేష్‌కు బూరుగుపల్లి పరామర్శ

ప్రజాశక్తి పెరవలి

జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్‌ను శనివారం నిడదవోలు మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు పరామర్శించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ పాల వీరాస్వామి, టిడిపి పెరవలి మండల అధ్యక్షులు అతికాల రామకృష్ణ, జనసేన మండల అధ్యక్షులు పిప్పర రవి కుమార్ పాల్గొన్నారు.

చాగల్లు మండలంలో కుల గణన

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో 18 సచివాలయాల పరిధిలో కులగణన సర్వే ప్రారంభించినట్లు ఎంపిడిఒ పాతూరి నిర్మల కుమారి తెలిపారు. మండలంలో 15 శాతం శనివారం నాటికి పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. క్లస్టర్ ఇన్‌ఛార్జిలుగా సచివాలయ సిబ్బంది, సూపర్‌వైజర్లుగా పంచాయతీ కార్యదర్శులను నియమించినట్లు తెలిపారు. మండలంలో 274 క్లస్టర్లలో ఈ సర్వేను ప్రారంభించామన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సూపర్వైజర్లు ఇంటింటికీ వెళ్లి వ్యక్తుల నుంచి వివరాలు సేకరించి సర్వేను పారదర్శకంగా చేయనున్నట్లు తెలిపారు.

40వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి- యంత్రాంగం

రాజమహేంద్రవరం 40 రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా, సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఐఎన్‌టియుసి, టిఎన్‌టియుసి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో కోటిపల్లి బస్టాండ్ నుండి శ్యామల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. శ్యామల సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సుందరబాబు, బి.రాజులోవ, ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె.జోజి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తీడా ఆది బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్, సిపిఐ రాజమండ్రి నగర కార్యదర్శి కొండలరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ఓట్ల కోసం ఊరూరా తిరిగి ఎవరూ అడగని హామీలు ఇచ్చి గద్దినెక్కాక పరదాల చాటున దాక్కొని ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. 42 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. అక్క చెల్లెమ్మలంటూ కబుర్లు చెప్పే ముఖ్యమంత్రి లక్షల మంది అక్కచెల్లెమ్మలైన మహిళలు 40 రోడ్లుగా సమస్యలు పరిష్కారం కోసం రోడ్లపై ఆందోళన చేస్తుంటే జగన్ ప్రభుత్వం గుడ్డు గుర్రాలకు పళ్లు తోముతోందని ఎద్దేవా చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఈ ప్రభుత్వానికి పోయే కాలం దాపరించినట్టేనని, వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి డిపాజిట్లు గల్లంత అవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా, పలు సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరపల్లి అంగన్వాడీలపై వేధింపులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని సిఐటియు మండల కార్యదర్శి భగత్ హెచ్చరించారు సిఐటియు ఆధ్వర్యంలో గోపాలపురం సెంటర్లో భారీ ఎత్తున మానవహారం, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కె.రత్నాజీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆయనపర్తి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు పెనుమనేని సత్యనారాయణ, గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లజర్ల శ్రీనివాసు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సిర్రా ఝాన్సీ, అంగన్వాడీ యూనియన్ నాయకులు టిపి.లక్ష్మి, ఎన్.రామలక్ష్మి, కె.భవాని ఎ.పద్మకామేశ్వరి, కె.కుమారి, ఎస్‌కె గౌషియా, కె.నరసమ్మ, దేవి, సావిత్రి, దేవి కుమారి, పి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు

నల్లజర్ల అంగన్‌వాడీల వర్కర్లు తమ న్యాయమైన హక్కుల కోసం చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెను నీరుగార్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడడం సిగ్గు చేటని సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు విమర్శించారు. నల్లజర్ల మండల కార్యాలయాల వద్ద నుంచి స్థానిక ప్రధాన కూడలి వరకు అంగన్‌వాడీలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ సమ్మె ప్రారంభించి 40 రోజులు పూర్తయినా రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోవడం సిగ్గు చేటన్నారు. ఐసిడిఎస్ సంస్థకు చెందిన సూపర్ వైజర్లు, సిడిపిఒలు, అధికార పార్టీకి చెందిన నాయకుల ద్వారా అంగన్వాడీలను బెదిరించడం పద్ధతి కాదన్నారు. అన్ని రకాల ధరలు, పన్నులు పెంచిన ముఖ్యమంత్రి జీతాలు పెంచకపోతే అరకొర జీతాలతో ఎలా బతుకుతారని ఆయన ప్రశ్నించారు. సంబంధిత సిబ్బంది బెదిరింపులు మానుకోకపోతే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.భగత్ పాల్గొన్నారు.

పెరవలి తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేనపట్టిన సమ్మె 40వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, లక్ష్మీకుమారి, నాగవేణి, విశాలి, శాంత కుమారి, రామలక్ష్మి, కె.లక్ష్మీమాధురి, మమత పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో రాస్తారోకో నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

నల్లజర్లలో..

పెరవలిలో..

దేవరపల్లిలో..

విద్యుత్ ఉద్యోగుల క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

ఎపిఇపిడిసిఎల్ రాజమహేంద్రవరం సర్కిల్ విద్యుత్ ఉద్యోగుల 9వ ఇంటర్ డివిజన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో శనివారం ప్రారంభమైనట్లు సూపిరింటెండింగ్ ఇంజనీర్ టివిఎస్ఎన్.మూర్తి తెలిపారు. ఉదయం విసి ప్రొఫెసర్ కె.పద్మ రాజు, ఎస్ఇ టివిఎస్ఎన్.మూర్తి ఈ క్రీడలను ప్రారంభించారన్నారు. ఈ క్రీడా పోటీల్లో రాజమహేంద్రవరం సర్కిల్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులు అందరూ పాల్గొన్నట్టు చెప్పారు. రాజమహేంద్రవరం అర్బన్ డివిజన్, రాజమహేంద్రవరం రూరల్ డివిజన్, రంపచోడవరం డివిజన్, రామచంద్రపురం డివిజన్, అమలాపురం డివిజన్, కాకినాడ డివిజన్, పెద్దాపురం డివిజన్, జగ్గంపేట డివిజన్, రాజమహేంద్రవరం సర్కిల్ ఆఫీస్ ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు.

ప్రారంభమైన విద్యుత్ ఉద్యోగుల క్రీడలు

నేరాలు ఘోరాలు

రెండు వర్గాలపై కేసుల నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పాత కక్షల నేపథ్యంలో రెండు వర్గాలు కొట్టి గాయపరచుకున్న సంఘటనపై పోలీసు కేసు నమోదు చేశారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన పిటక దుర్గారావు, అతని స్నేహితులు మరియు మాకినేటి వీరేంద్ర అతని స్నేహితులు రెండు వర్గాలు పాత కక్షల నేపథ్యంలో శుక్రవారం రాత్రి పిటకావీధి రామాలయ సెంటర్లో ఒకరిపై దుర్భాసలాడుకున్నారు. రెండు వర్గాలు కవ్వింపు చర్యలు పాల్పడి ఒకరిపై దాడిచేసుకున్నారు. ఈ దాడుల్లో రెండు వర్గాల వారికి గాయాలయ్యాయి. రెండు వర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివి.కిరణ్ కుమార్ తెలిపారు.

అందుబాటులోకి అత్యాధునిక లేజర్ చికిత్స

ప్రజాశక్తి - కాకినాడ

తమ డెర్మా ఫైన్ స్కిన్ ఎయిర్ అండ్ లేజర్ సెంటర్‌లో అత్యాధునిక లేజర్ చికిత్సను అందు బాటులో ఉన్నట్లు సెంటర్ నిర్వాహ కులు డాక్టర్ ఎస్.స్పందనా రెడ్డి తెలిపారు. 'ప్రజాశక్తి'తో శనివారం డాక్టర్ స్పందనారెడ్డి మాట్లాడుతూ నగరంలోని మమత స్కాన్ సెంటర్ ఎదురుగా పేర్రాజు పేటలో డెర్మా ఫైన్ స్కిన్ ఎయిర్ అండ్ లేజర్ సెంటర్‌లో అన్ని రకాల చర్మవ్యాధులు, హెయిర్ సమస్యలకు తగిన రీతిలో వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మెటిమలు, తామర, నల్ల మచ్చలు, మంగ, అణులు, పులిపిరులు, సూరీడుకాయలు, సోరి యాసిస్, గజ్జి, బుల్లి సెగ్గడ్డలు బ్యాక్టీరి యల్, వైరల్ అండ్ ఫంగల్ వంటి చర్మ వ్యాధులకు చికిత్స చేయడం జరుగు తుందని తెలి పారు. జుట్టు/హెయిర్‌కు సంబంధించి చుండ్రు, జుట్టు రాలుట వంటి చికిత్సలు చేస్తామన్నారు. ఆరోగ్య కరమైన చర్మం, అంద మైన ముఖం కొరకు ప్రత్యేక చికిత్సను అందిస్తా మన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ, సాయ ంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని స్పందనారెడ్డి తెలిపారు.

'జయహో బిసి జయప్రదానికి పిలుపు'

ప్రజాశక్తి-పిఠాపురం

ఈ నెల 25, 26, 27 తేదీల్లో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించబోయే జయహో బిసి సమావేశాలను జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్‌విఎస్ఎన్.వర్మ పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం నియోజకవర్గ బిసి సెల్ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ 25న పిఠాపురం మండలం, 26న కొత్తపల్లి, 27 గొల్లప్రోలు మండలంలో ఈ జయహో బిసి సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో బిసిలు ఏఏ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకుని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చేందుకు పార్టీ రాష్ట్ర నాయకత్వం ఈ సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పిల్లి చిన్న, శీరం మాణిక్యం, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు బర్ల అప్పారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

29న రచయిత భారవికి 'వేటూరి' పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి - కోటనందూరు

వేటూరి జయంతిని పురస్కరించుకుని ఈనెల 29న ప్రముఖ తెలుగు సినీ రచయిత, దర్శకుడు, పాటల రచయిత జెకె.భారవికి వేటూరి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక కార్యదర్శి కలగ రామజోగేశ్వర శర్మ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ వేటూరి సాహితీ పీఠానికి శాశ్వత గౌరవ అధ్యక్షులుగా తనికెళ్ల భరణి, వ్యవస్థాపక అధ్యక్షులుగా చక్కా సూర్యనారాయణ, అధ్యక్షులుగా సిహెచ్. వికె నరసింహారావు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 29న తుని పట్టణంలో గల చిట్టూరి మెట్రోలో ఈ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు 6,362 మంది హాజరు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో 6 వ తరగతి ప్రవేశానికి సంబం ధించి శనివారం నిర్వహిం చిన పరీక్ష ప్రశాంతంగా జరిగిందని నవోదయ ప్రిన్సి పల్ ఆర్.కమలం తెలిపారు. 2024-25 విద్యా సంవత్స రంలో 6 వ తరగతి ప్రవేశానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 37 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించబడిందన్నారు. ఈ పరీక్షకు 8506 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 6362 మంది 75 శాతం పరీక్షకు హాజరయ్యారన్నారు.

కౌన్సిల్ సమావేశం వాయిదా

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఈ నెల 22న జరగాల్సిన సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 24కి వాయిదా పడిందని మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అయోధ్యలో రామ మందిరం ప్రారభోత్సవం ఉన్న కారణంగా కొందరు వార్డ్ సభ్యులు సమావేశానికి హాజరు కాలేని పరిస్థితులున్నాయన్నారు. కావున ఈ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు.

బాధితులకు సిఐ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రంగవల్లి నగర్ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు జగ్గంపేట సిఐ వి.లక్ష్మణరావు ఆర్థిక సాయం అందించారు. శనివారం సిఐ రంగవల్లి నగర్ కాలనీ లో అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాలను పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు గ్యాస్ కనెక్షన్లు అందించి మాట్లాడారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత ఏడు కుటుంబాలను ఆదుకునేందుకు పోలీస్ తరపున సహకారం అందించినట్లు తెలిపారు. సమాజంలో పోలీసులకు ప్రజలకు సత్సంబంధాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. న ష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని సిఐ అన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

కొవ్వూరు అసిస్టెంట్ ట్రెజరీ కార్యాలయంలో శనివారం ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చించినట్లు ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అడిషనల్ క్వాంటం ఇంక్రిమెంట్లు వెంటనే మంజూరు చేయాలని, ఫ్యామిలీ పెన్షనర్ల పుట్టిన తేదీలను ఎస్‌టిఒ పరిధిలో సిఎఫ్ఎంఎస్‌లో నమోదు చేయాలని, పెన్షనర్లు అందరికీ ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులందరూ ఫిబ్రవరి 29వ తేదీలోపు తమ జీవన ప్రమాణ పత్రాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. కొవ్వూరు ఉప ఖజానాధికారి బసవరాజు మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో దేవరపల్లి మండల శాఖ గౌరవాధ్యక్షులు కేసిరాజు సీతారామయ్య, అధ్యక్షులు పప్పు వెంకట రామారావు, ప్రధాన కార్యదర్శి ఈడుపుగంటి నాగేశ్వరరావు, తాళ్లపూడి మండల శాఖ అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు, కోశాధికారి బూసనబోయిన చంద్రయ్య, నల్లజర్ల మండల శాఖ సహాధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు

వ్యవసాయ అధికారుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గోపాలపురం

వ్యవసాయ అధికారుల సంఘం, తూర్పు గోదావరి జిల్లా యూనిట్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాల భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి డి.ప్రవీణ్ ఆధ్వర్యంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా అనపర్తి ఎడిఎ డివి.కృష్ణ, ఉపాధ్యక్షునిగా కోరుకొండ ఎడిఎ జివి.మల్లికార్జునరావు, కార్యదర్శిగా నల్లజర్ల ఎఒ కె.కమల్ రాజు, ఉప కార్యదర్శిగా గోపాలపురం ఎఒ బి.రాజారావు, ట్రెజరర్‌గా ఐఒఎల్ రామ తులసిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సంఘం అందరి సభ్యుల శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటు పడుతుందని చెప్పారు. ఈ సంఘం ద్వారా వ్యవసాయ శాఖలో అనేక జిఒలను తీసుకు వచ్చినట్లు చెప్పారు. అనంతరం కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి పూలమాలలతో సత్కరించినట్లు చెప్పారు.

పలువురికి తోట పరామర్శ

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని గోకవరం, తంటికొండ గ్రామాల్లో శనివారం వైసిపి జగ్గంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి తోట నరసింహం, రామ్‌జీ పలువురిని పరామర్శించారు. గోకవరం సంజీవయ్య నగర్ చెందిన ఎంపిటిసి-1 తోలేటి రమ్యశ్రీ భర్త తోలేటి రామ్‌ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. వారిని పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తంటికొండ గ్రామానికి చెందిన మాజీ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి బాబి తల్లి ఇటీవలే మృతి చెందడంతో వారిని పరామర్శించారు. తంటికొండ గ్రామంలో తోట రామ్‌జీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, వైఎస్ఆర్ విగ్రహానికి, వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామానికి చెందిన వైఎస్ ఎంపిపి మడికి మైనర్ బాబు దంపతులు తోట నరసింహం, రామ్‌జీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అత్తులూరి సాయిబాబా, దాసరి చినబాబు, సుంకర రమణ, గుల్లా ఏడుకొండలు, పాటి రాంబాబు, వరసాల ప్రసాద్, సుంకర వీరబాబు, కర్రి సూరారెడ్డి, సమ్మిటి నాని, బదిరెడ్డి రాంబాబు, బదిరెడ్డి నాగ వెంకటేశ్వరరావు, బదిరెడ్డి అప్పన్న దొర, బత్తుల నానాజీ, అక్షింతల రాజా, తోట అయ్యన్న, తోట బాబ్జి, బదిరెడ్డి సుబ్బారావు పాల్గొన్నారు.

22న చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

చిత్తడి నేల సంరక్షణపై అవగా హన కార్యక్రమంలో భాగంగా ఎపి నేషనల్ గ్రీన్ కోర్, పాఠశాల విద్యాశాఖ, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22న చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ప్రాం తీయ సంయుక్త సంచా లకులు, జిల్లా విద్యా శాఖాధికారిణి జి.నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శనివారం జిల్లా క్రీడా ప్రాధి కార సంస్థ ఆవరణలో గోడ పత్రికను ఆవిష్క రించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ చిత్తడి నేలపై అవగాహన కల్పించడానికి విద్యార్థులకు చేత లేఖన పోటీలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. అన్ని యాజమన్య పాఠశాలలలో చదువుతున్న 6 నుంచి 10వ తరగతి చదువుచున్న విద్యా ర్థులు పాల్గొనవచ్చన్నారు. నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కెవికె.మహేశ్వరరావు మాట్లాడుతూ గాంధీనగర్ శాఖా గ్రంథా లయంలో (వివేకానంద పార్కు) సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి ఈ పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాకి నాడ ఉప విద్యాశాఖాధికారి జె.డేనియల్ రాజు, పిఠాపురం ఉప విద్యాశాఖాధికారిణి దాట్ల సుభద్ర, మండల విద్యాశాఖాధికారులు సిహెచ్.రవి, పి.పుల్లయ్య, నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రీడాకారులకు పలువురి అభినందన

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వివిధ గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం అభినందన సభ నిర్వహించారు. ఎంపిడిఒ రత్నకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్, ఇఒపిఆర్‌డి లక్ష్మి, ఎఒ చంద్రరావు, వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు పిఇటిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులకు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. పురుషుల వాలీబాల్, మహిళల వాలీబాల్‌లో జేగురుపాడుకు చెందిన జట్లు నియోజకవర్గ స్థాయికి వెళ్లగా, కోకో, బ్యాడ్మింటన్ పురుషుల జట్లలో దుళ్ల గ్రామం, మహిళల బ్యాడ్మింటన్‌లో వేమగిరి జట్లు వెళ్లాయి. జేగురుపాడు సర్పంచ్ స్టాలిన్ జేగురుపాడు గ్రామం నుండి విజేతలుగా నిలిచిన రెండు జట్లకు వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించారు.

సమస్యలపై సంఘటిత పోరు

ప్రజాశక్తి-చాగల్లు

సమస్యలపై సంఘటితంగా పోరాటం చేయా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు పిలుపు ఇచ్చారు. చాగల్లులోనిఅంబేద్కర్ రీడింగ్ భవనంలో శనివారం విశ్రాంత హెచ్ఎం అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. సభ్యులందరూ లైఫ్‌సర్టిఫికెట్స్ సంబంధిత ట్రెజరీల్లో ఫిబ్రవరి నెలాఖరు లోపు అందజేయాలని, సూచించారు. అనంతరం జనవరిలో జన్మించిన సభ్యుల పుట్టిన రోజు వేడుకలు నర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కెఎస్ఎన్.మూర్తి, ఉపాధ్యక్షుడు డి.నాగేశ్వరరావు, వి.గంగాధర్ సత్యవాణి పాల్గొన్నారు.

'షర్మిళ ప్రమాణ స్వీకారానికి తరలి రావాలి'

ప్రజాశక్తి-పెరవలి

మాజీ సిఎం వైస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల ఎపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నేడు విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో ఈ ప్రమాణ స్వీకారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలతో ముందుకు వస్తున్న షర్మిళరెడ్డి వెంట నడుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

23న ఎస్‌వి డిగ్రీ కళాశాల్లో జాబ్ మేళా

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం పట్టణం స్థానిక శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల లో ఈనెల 23న ఎస్ఎమ్ శ్రీ గోల్డెన్ గేట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ కె.వి.ఆర్.ఎన్ నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోజు ఉదయం గంటల 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ జాబ్ మేళాను నిర్వహిస్తారని తెలిపారు. ఈ జాబ్ మేళా కోసం ఎస్ఎస్‌సి నుంచి పిజి వరకు అందరూ అర్హులే అని అన్నారు. జాబ్ మేళా కు వచ్చే వారు అవసరం అయిన విద్యార్హత జిరాక్స్ కాపీలు తీసుకుని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. మనోహర్, కరాటం ప్రవీణ్, యాలంగి వరప్రసాద్, బి.శ్రీనివాస్, జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

రీజెన్సీ కంపెనీలో మొక్కల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

మిషన్ గ్రీన్ పుదుచ్చేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక రీజెన్సీ సిరామిక్స్ కంపెనీలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.సత్యేంద్రప్రసాద్ అధ్యక్షతన శనివారం మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రీజెన్సీ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొని మాట్లాడారు. 12 సంవత్సరాలుగా మూతపడి ఉన్న రీజెన్సీ సిరామిక్స్ కంపెనీ మళ్ళీ పున్న ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుత వాతావరణంలో మార్పులు, కాలుష్య నివారణలో భాగంగా కంపెనీ పన్ల ప్రారంభం నేపథ్యంలో ముందుగా మొక్కలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. పంపిణీ చేసిన మొక్కలను తమ ఇంటి ప్రాంగణంలో నాటాలని మహిళలకు సూచించారు. ఎండి సత్యేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మిషన్ గ్రీన్ పుదుచ్చేరి గూర్చి ప్రజలకు వివరించారు. అనంతరం ఎంఎల్‌ఎ అశోక్ చేతుల మీదుగా మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, కంపెనీ సిఒఒ కె.మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ సస్పెన్షన్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశాల మేరకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా యానాం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అరుల్ ప్రగాశంను సస్పెండ్ చేస్తూ పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే విధుల నుంచి తొలగించడంతోపాటు అనుమతులు లేకుండా యానాం వదిలి వెళ్లరాదంటూ ఉత్తర్వుల్లో ఆదేశించారు. యానాంలో నడుస్తున్న పేకాట క్లబ్బులకు సంబంధించి నిబంధనలు విరుద్ధంగా విక్టరీ, గుడ్ లక్ క్లబ్ లకు సరైన పత్రాలు లేకుండా లైసెన్సులను రెన్యువల్ చేశారంటూ వచ్చిన ఫిర్యాదులపై సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.

పలువురికి ఎంఎల్ఎ అశోక్ పరామర్శ

ప్రజాశక్తి - యానాం

ఇటీవల కాలంలో దరియాలతిప్ప, అయ్యన్న నగర్, గణపతి నగర్ గ్రామాల్లో అకాల మరణం చెందిన వారి కుటుంబాలను, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శనివారం పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు పండు సిద్ధార్థ కుమార్, నక్కల సుబ్బన్న, కొల్లు నూకాంరం, సభ్యత్ లోకేశ్వరరావు, సబ్బతి శ్రీనివాసరావు, అలెక్స్, రాజు బాబు తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన తెచ్చుకోవాలని వికసిత్ భారత్ ప్రభారి అధికారి ఉమా నందూరి అన్నారు. స్థానిక సూర్య భాస్కర కళ్యాణ మండపంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభ గ్రామ సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ విభాగాల స్టాల్స్‌ను ఢిల్లీ నుంచి వచ్చిన వికసిత్ భారత్ ప్రభారి అధికారి ఉమా నందూరి ఎంపిపి రాయుడు సునీతతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీడియో ప్రజెంటేషన్ ద్వారా సభికులకు వినిపించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, వికసిత్ భారత్ సంకల్పయాత్ర భారత్ స్టేట్ కోఆర్డినేటర్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, జిల్లా కోఆర్డినేటర్ పుట్టా వీరప్రసాద గాంధీ, మండల బిజెపి అధ్యక్షులు దత్తాత్రేయ వర్మ, సిఇఒ ఎ.రమణారెడ్డి, డిపిఒ సౌజన్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-అమలాపురం

రహదారి భద్రత నియమావళి పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ వాహన చోదకులకు సూచించారు. మోటారు వాహనాల చట్ట ప్రకారం రోడ్లపై సంచరించే ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ ధ్రువపత్రాలతో పాటు డ్రైవింగ్ చేసే వారికి డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని జెసి వాహన చోదకులకు సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత మాసో త్సవాలు నిర్వహణకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా రవాణా శాఖ ఈనెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించి రహదారి భద్రతా నియమాలు గురించి తెలియజేయడంతో పాటు గా, మోటారు వాహనాల చట్టాలను ఉల్లఘించే వారిపై తీసుకుంటున్న చర్యలు పట్ల అవగాహన పెంపొందిస్తారని ఆమె తెలిపారు. మద్యం సేవించి వాహ నాన్ని నడపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపితే మోటారు వాహన చట్టము సెక్షన్ 185 ప్రకారము 6 నెలలు జైలు శిక్ష విధించబడుతుందని, లేదా రూ. పది వేలు జరిమానా లేదా రెండూ విధించవచ్చు నన్నారు. ర్యాష్ డ్రైవింగ్ సిగ్నల్ జంపింగ్ చేసే వాహన దారుల పట్ల వాహన చట్టము సెక్షన్ 184 ప్రకారము 1 సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా రూ.5000లు వరకు జరిమానా రెండూ విధించవచ్చునన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదని అతిక్రమించిన యెడల మోటారు వాహన చట్టము సెక్షన్ 194 ప్రకారము పరిమితికి మించి ఎక్కిన ప్రతి ప్రయాణికునికి రూ.200 జరిమానా విధిస్తారన్నారు. వాహనం నడుపుటకు రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ సర్టిఫికేట్స్ తప్పనిసరి వాహనచోదకుని వద్ద ఉండాలన్నారు. హెల్మెట్ ధరించి ప్రతి ద్విచక్ర వాహన చోదకులు ప్రాణ రక్షణ పొందాలని ఫోర్ వీలర్స్ ప్రయాణికులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ఎల్లప్పుడూ సీట్ బెల్టు హెల్మెట్లు ధరిస్తూ భద్రంగా గమ్యస్థానాలను చేరుకోవాలన్నారు. సీటు బెల్ట్ ధరించని యెడల మోటారు వాహన చట్టము సెక్షన్ 194(బి) ప్రకారము రూ.1000 జరిమానా విధిస్తారన్నారు. హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ అని మోటారు వాహన చట్టంసెక్షన్ 129 ప్రకారంహెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేకపోలే మోటారు వాహన చట్టము సెక్షన్ 194(డి) ప్రకారం జరిమానా రూ.1000 విధిస్తారన్నారు. 3 నెలలు డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలికంగా రద్దుచేస్తారని స్పష్టం చేశారు. ఐడి బస్సు భద్రత భావితరాలకు భరోసా అన్నారు. మోటారు వాహనాల నియమావళి 1989 నందలి నిబంధన 185(2) ప్రకారం పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించరాదన్నారు సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడుపుట అత్యంత ప్రమాదకరమని,సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడిపిన యెడల మోటారు వాహన చట్టం సెక్షన్ 184 ప్రకారం జరిమానా రూ.1500 నుంచి రూ.10 వేలు వరకు జరిమానా డ్రైవింగ్ లైసెన్స్ 1 సంవత్సరం వరకు రద్దు చేస్తారన్నారు. డ్రైవింగ్ చేసేట పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని స్పష్టం చేశారు రహదారి భద్రత - మీ జీవితానికి రక్ష ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ రక్షణ పొంది, సుఖ ప్రధమైన జీవితాలను గడపాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాపరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల పరిధిలో కేశనకుర్రులో మూడవ సచి వాల యం పక్కన ఉన్న షటిల్ కోర్టులో ఆడుదాం ఆంధ్రా పోటీలు శని వారం జరిగాయి. పోటీలను వైసిపి మండల అధ్యక్షులు పిన్నమ రాజు వెంకటపతిరాజు శనివారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో బాయ్స్ తరపున టి.కొత్తపల్లి రెండవ సచివాలయం, జి. మూలపొలం సచివాలయం గర్ల్స్ తరపున నియో జకవర్గ స్థాయికి వెళ్లారు. ఆయన మాట్లాడుతూ క్రీడలలో విద్యా ర్థులు రాణించాలని, క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో కూడా ఉద్యోగా వకాశాలు ఉంటాయన్నారు. మం డల పరిధిలో రాణించి నియోజ కవర్గ స్థాయి వెళ్లిన క్రీడాకా రులను ప్రోత్సహించి మన మండలా నికి కప్ సాధించాల న్నారు. అనంతరం వారికి షటిల్ బ్యాట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ టి.చైతన్య రాజ్, ఎఒ లక్ష్మీ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు కాశి పరివాజ్ కుమార్, ఎంఎస్ఎన్ రాజు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్య దర్శి, సచివాలయం సిబ్బంది, వాలం టీర్లు, పిఇటి మాస్టర్లు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మండలంలోని ద్రాక్షారామ జెడ్‌పి హైస్కూల్లో శనివారం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు నిర్వహించారు. ఎంపిపి అంబటి భవాని కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి దోహదపడతాయని అదే విధంగా జాతి స్థాయిలో క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుందని విద్యార్థులంతా రాణించాలని సూచించారు. మండలస్థాయి గేమ్స్ నేటితోపూర్తి అయ్యాయని వివరించారు. క్రికెట్ బాయ్స్ తోటపెట విజేతగా నిలవగా, బాలికల కోకో కాపవరం విజయం సాధించారు. వాలీబాల్ బాయ్స్ హసన్ బాద విజేత వీరంతా మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి వెళ్లినందుకు ఎంపిపి అంబటి భవాని అభినందించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు, ద్రాక్షారామ సర్పంచ్, కొత్తపల్లి అరుణ, పలువురు సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గైర్హాజరైన అధికారులపై చర్యలు

ప్రజాశక్తి -మామిడికుదురు

మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జెడ్‌పిటిసి సభ్యుడు కసిరెడ్డి అంజిబాబు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ంలో ఎంపి పి కుసుమ వనజకుమారి అధ్యక్షతన సమావేశం జరిగింది. పలువురు అధికారులు గైర్హాజరు అయ్యి వారి సహాయకులను సమావేశానికి పంపించడంపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ఇరిగేషన్ శాఖ ప్రధాన అధికారి తక్షణమే సమావేశానికి రావాలని కొంత సమయం ఇచ్చారు. నిర్దేశిత సమయంలోగా రాకపోతే సదరు అధికారులపై కఠిన చర్యలు కోసం సభ్యులుచే తీర్మానం చేయిస్తామని జెడ్‌పిటిసి సభ్యుడు అంజిబాబు అల్టిమేటం జారీ చేశారు. ఆదుర్రు గ్రామ రైతులు సాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులు పై వినతిప్రతం ఇచ్చేందుకు సర్వ సభ్య సమావేశానికి వచ్చారు. ఇరిగేషన్ అధికారులు వచ్చే వరకు తాము కదిలేది లేదంటూ తహశీల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేసి రైతులు అందరూ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో ధర్నా చేశారు. విద్యుత్ లో వోల్టేజ్ ఇబ్బందులు గురవుతున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపిటిసి సభ్యులు ధ్వజమెత్తారు. సమావేశంలో ఎంపిడిఒ కె. వెంకటేశ్వ్రరావు, పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శివారు భూములకు సాగునీరు అందించాలి

ప్రజాశక్తి - కాజులూరు

కాలువ శివా రు భూములకు సాగు నీరు అందే విధంగా తక్షణ చర్యలు అధికా రులు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సం ఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఒంటి తాడి, కాజులూరు, తిప్పరాజుపాలెం, అయితపూడి, దుగ్గుదూరు గ్రామాల్లో ఆయన స్థానిక రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ కాజులూరు మండలంలో అన్ని గ్రామాల్లో సాగునీటి ఎద్దడి ఉందని, ప్రతి ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకూ పెట్టుబడులు పెట్టారని, మొలక దశలో ఉన్న పంటకు ఆరుతడి కోసం నీరు అందించాల్సివుందని, అయితే నేటికీ నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు దిక్కుతోచన పరిస్థితిలో ఎదురుచూపులు చూస్తున్నారని అన్నారు. అలాగే పంట కాలువల్లో పూడుకుపోయిన చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. పొలంలో జల్లిన ఎరువులు కూడా కరగడం లేదని, డీజిల్ ఇంజన్లతో నీరు తోడుకుం టున్నప్పటికీ నీరు సాలడం లేదన్నారు. ప్రభుత్వం, అధికారులు బాధ్యతగా వ్యవహ రించి పంటలకు అవసరమైన సాగునీటిని విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులందరినీ రోడ్డుపై కూర్చోబెడతామని హెచ్చరించారు. పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం, వివి ప్యాట్ గోదాముకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలి పారు. శనివారం రెవెన్యూ, ఎన్నికలు, అగ్ని మాపక శాఖల అధికారులతో కలిసి ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడు తున్న ఏర్పా ట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లా డుతూ ఇవిఎంల భద్రతకు చర్యలు తీసుకోవాలని ఎన్నికలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ప్రతి నెల ఇవిఎం, వివి ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేది కను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అనం తరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాకు చెందిన ఎపిక్ కార్డులు పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఎన్ని క అధికారులు ఎపిక్ కార్డులు పంపిణీ ప్రక్రి యపై దృష్టి పెట్టి సకాలంలో నూరుశాతం కార్డుల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల డిప్యూ టీ తహశీల్దార్ ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

వల్లభ స్వామికి రూ.3.06 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలో శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.2,20,440, అన్నదాన విరాళాల ద్వారా రూ.79,294, కేశఖండన ద్వారా రూ. 6,560 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలి పారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసా దం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహిం చామన్నారు. యాత్రికులకు ఆలయ చైర్మన్ కర్రి వెంకటజగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణ చార్యులు, పురుషోత్త మాచార్యులు గ్రామస్తులు సేవలందించారు.

ప్రారంభమైన కులగణన సర్వే

ప్రజాశక్తి-రామచంద్రపురం

కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న కుల గణన కార్యక్రమం శనివారం రామచంద్రపురం మండలంలోని హసన్ బాద్ గ్రామంలో ప్రారంభమైంది. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు కలిసి కుల గణన సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పరిశీలించారు. కుల గణన వల్ల ఆయా మైనార్టీ వర్గాలకు, వెనకబడిన తరగతులకు ఉపయోగంగా ఉంటుందని సంక్షేమ పథకాలు అందరికీ సమానంగా అందే అవకాశం ఉందని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వివరించారు.

జూనియర్ కళాశాల్లో ఫేర్‌వెల్ డే

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరంలో ఎన్‌జిఆర్ వారి వెలాసిటీ జూనియర్ కాలేజీలో ఫేర్‌వెల్ డే శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వ్యవస్థాపకులు నీతిపూడి గణేష్‌బాబు విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా 2023 విద్యా సంవత్సరంలో జూనియర్, సీనియర్ ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు రేకాడి దీపిక, ముత్యాల పద్మాంజలీలకు నగదు బహుమతులు ఆయన అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ హుస్సేన్, కళాశాల కరెస్పాండెట్ అడబాల రాయుడు, నల్లా రాజు, దిరిశాల శ్రీహరి, మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నగదు బహుమతులు అందజేస్తున్నవ్యవస్థాపకులు